## అడల్ట్స్ ఓన్లీ కథ A

# మనిషిలో మనిషి

**పి. సుభాషిణి**

''అందమయిన ఆడది ఓరచూపు చూస్తే, ఆకర్షింపబడని మగాడు ఈ ప్రపంచంలో ఎవరయినా ఉన్నారా?''

గదిలో సీలింగ్ ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతూ ఉంది. గోడ మీది పాపాయి బొమ్మ నవ్వుతూ ఆ నలుగుర్ని చూస్తోంది.

వారి వయసు ఇరవై, ఇరవై రెండు మధ్య ఉంటుంది. నలుగురూ అందమయిన వాళ్ళే. కలిమిగల ఇంటి ఆడపిల్లలే! పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువుకునేందుకు వైజాగ్ వచ్చారు. హాస్టల్‌లో అడ్జస్ట్ కాలేక విడిగా రూమ్ తీసుకుని ఉంటున్నారు.

''ఏమే మీనా! నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పరేం?''

మీనా తలగోక్కుంది. ''ఏమోనే ఈ ప్రశ్నకు జవాబు నాకు తెలియదు'' ఆమె తన పక్కనే కూర్చుని ఉన్న రాధ వంక చూసింది.

''ఏమే నీకేమయినా తెలుసా?''

రాధ తల అడ్డంగా ఆడించింది.

''మరి నీ విషయం?'' కమలను ప్రశ్నించింది విశాలిని.

కమల నిశ్శబ్దంగా తలాడించింది.


రెండో అంతస్తులో రెండు గదుల ఇల్లు అది. బీచ్‌రోడ్‌కి చాలా దగ్గరలో ఉంటుంది. వారి ఇంటి తూర్పు వైపు కిటికీ దగ్గర నిలబడితే ఏకదీక్షతో ఒడ్డును తాకే కెరటాలు కనిపిస్తుంటాయి.

''నీ ప్రశ్నలో తప్పుంది విశాలిని.. అందమయిన ఆడది ఓర చూపు చూస్తే ఆకర్షింపబడని మగాడు ఈ ప్రపంచంలో ఎవరయినా ఉన్నారా? అంటే.. లేకేం.. కొందరు ప్రవృత్తిరీత్యా ఆడవాళ్ళని అసలు పట్టించుకోరు, మరికొందరు ఏదయినా ఒక లక్ష్యాన్ని పెట్టుకుని ఆ లక్ష్యసాధనలో సర్వం మరచిపోతారు. అటువంటి వారిని ఆడదాని ఓర చూపు కాదు కదా, నగ్న శరీరం కూడా కదిలించదు.''

''నేనొప్పుకోను'' స్థిరంగా పలికింది విశాలిని.

''ఆడదాని ఆకర్షణకు లక్ష్యసాధనలో ఉన్న వ్యక్తి కాదు, తపస్సులో ఉన్న వ్యక్తయినా లొంగి తీరవలసిందే. నీకు మేనకా విశ్వామిత్రుల కథ తెలియదా? ఎంతటి మగాడినయినా సరే ఆడది లొంగదీయగలదు.''

''అవి పురాణాలు. పురాణాలలోనయితే వరూధిని, ప్రవరాఖ్యుల కథ కూడా నువ్వు విని వుంటావు. అత్యద్భుత సౌందర్య రాశియైన వరూధిని చేష్టలకు ప్రవరాఖ్యుడు ఏమాత్రం బోల్తా పడలేదు'' జవాబిచ్చింది కమల.



''అయితే ఇప్పుడేమంటావ్?''

''ఈ ప్రపంచంలో ఆడదాని ఆకర్షణకు లొంగని మగవాళ్ళు కొందరుంటారని నా నమ్మకం''

''నీ నమ్మకం తప్పని నేను నిరూపిస్తాను. చూపించు. ఒక్క.. ఒక్క మగవాడిని చూపించు. అవకాశం అందుబాటు లేక ఏ మగాడయినా ఆడదాని కొంగు పట్టుకు తిరగకపోవచ్చు. ప్రయత్నిస్తే ప్రతి మగాడూ స్త్రీకి లొంగిపోయేవాడే. ఇది నిజమని నిరూపిస్తాను. నీకు నమ్మకమున్న మగాడిని చూపిం

చు'' ఆమె గొంతులో ఆవేశం తొంగి చూసింది.

''ఇంత ఉదయాన్నే ఈ సీరియస్ టాపిక్ ఏమిటే విశాలీ'' టాపిక్ కట్ చేయబోయింది రాధ. బట్ విశాలిని పట్టువిడవలేదు. ''ఒక్క మగాడిని చూపించు'' అంటూ కమలను వత్తిడి చేసింది.

కొద్దిక్షణాలు నిశ్శబ్దంగా ఉన్న కమల మెల్లగా తలెత్తి స్నేహితురాలి కళ్లలోనికి చూస్తూ పలికింది. ''అయితే నువ్వు రాజేష్‌ని ఆకర్షించగలవా?''

ఆ గదిలో బాంబు పడ్డట్టుగా అదిరిపడ్డారు రాధా, మీనా.

రాజేష్ వారి గదికి సరిగ్గా ఎదురు మేడ మీదనే ఉండే గదిలో నివసించే బ్రహ్మచారి.

ముక్కున కళ్ళద్దాలు, చేతిలో ఎప్పుడూ కంప్యూటర్ బుక్స్. పుస్తకాల పురుగులా- వర్క్ హాలిక్‌లా కనిపిస్తాడు. అంతేకాదు, అపర ప్రవరుడని కూడా ఆ నలుగురికీ తెలుసు.

అతడు సంవత్సరం నుండీ ఆ గదిలో ఉంటున్నాడు. కానీ ఏ రోజూ తమ గదివైపు కన్నెత్తి కూడా చూడడు. ఒకసారి మాత్రం ఏదో పొరపాటున వారి గది వైపు చూసాడు. ఆ సమయంలో మీనా బాత్‌రూమ్‌లో నుండి 'ఎర్ర గులాబీలు'లో శ్రీదేవిలా ఒంటికి ఓ టవల్ అడ్డం పెట్టుకుని హాలులోకొచ్చింది. మరో మగాడయితే ఆ దృశ్యాన్ని కళ్లప్పగించి మరీ చూసి ఉండేవాడే! అతడు మాత్రం చప్పున తల తిప్పుకోవడం గమనించారు వారు. దటీజ్ రాజేష్.

మరి అలాంటి రాజేష్‌ని ఆకర్షించడమంటే...?!

విశాలిని కొద్దిక్షణాలు మౌనంగా ఉంది. తర్వాత స్థిరంగా పలికింది.

''నేను రాజేష్‌ని నా వెంట తిప్పుకుంటాను. ఆడదాని ఆకర్షణకు అతీతుడయిన వ్యక్తి ఎవరూ లేరని నిరూపిస్తాను''

★ ★ ★

''హలో''

తలస్నానం చేసి, టవల్ చుట్టుకుని అప్పుడే బాత్‌రూమ్‌లో నుండి వచ్చిన రాజేష్ ఆ తియ్యని స్వరానికి అదిరిపడి అటు చూసాడు.

పెదవులు ఎర్ర గులాబీలు, కన్నులు కలువలు- నడుము మీటితే నాగస్వరం, పైనేమో మెత్తని హిమాలయం, వెరసి అపురూపం, అద్భుతం..కలవరపరిచే అందం.

ఆమె చెప్పింది- ''నా పేరు విశాలిని. ఈ రూమ్‌కి ఎదురుగానే మా రూమ్. నేను ఎం.కాం. చదువుతున్నాను. సబ్జెక్ట్స్‌లో కొన్ని డౌట్స్ వస్తున్నాయి. మీరూ ఎం.కాం. చదివారని తెలిసింది. ఎప్పుడయినా, ఏదయినా డౌట్ వస్తే మీ దగ్గరకు రావచ్చా?''

''నా దగ్గరకా?'' అతడు టవల్ సర్దుకున్నాడు. ''నేను ఎప్పుడూ బిజీగా..''

అతడి వాక్యం పూర్తికాకముందే ఆమె అన్నది. ''నాకు తెలుసు మీరు ఆఫీస్ వర్క్‌తోనూ, కంప్యూటర్ కోర్స్‌లోనూ బిజీగా ఉంటారని. కానీ..ఈ ఫ్రెండ్ కోసం కొద్ది నిముషాలు..రోజుకో అర్ధగంట..'' చిరునవ్వు నవ్వింది ఆమె.

ఆ నవ్వు మనోహరంగా ఉండి ఋషులు కూడా సమ్మోహితులయ్యేలా ఉంది.

అతడు కాదనలేకపోయాడు.

మర్నాటి నుండే ఆ ఇంటికి ఆమె రాకపోకలు మొదలయ్యాయి. అతడితో చనువుగా మసలుకోవడం జరుగుతోంది. అయితే అతడు తన హద్దు దాటలేదు. ఆమె చిలిపి చేష్టలు అసలు పట్టించుకోలేదు.

నాలుగు రోజుల తర్వాత విశాలిని స్నేహితురాళ్ళతో అంది- ''చూసారా! ఆ ఇంటిలో ఎలా పాగా వేశానో. కనీసం ఆడదాని వంక తలెత్తి కూడా చూడని రాజేష్ చేత పాఠాలు చెప్పించుకుంటున్నాను'' ఆమె గొంతులో గర్వం, ధీమా వ్యక్తమయ్యాయి.

కమల మెల్లగా నవ్వింది. ''ఒక మగాడికి దగ్గరగా మసలుకోవడమే నీ విజయంగా భావిస్తే నేనేమీ అనలేను. రాజేష్ మంచితనంతోనో మొహమాటంగానో నీకు ట్యూషన్ చెప్పేందుకు ఒప్పుకొని ఉండొచ్చు. అంత మాత్రానే అతడు నీ ఆకర్షణలో పడ్డాడని భ్రమ పడితే తప్పు''

విశాలిని ముఖం ఎరుపెక్కింది. ''ఈ విషయంలో నేను విజయం సాధించాను అని చెప్పేందుకు నేనేం చేయాలి?''

కమల కన్నులు మూసుకుని, దీర్ఘాలోచనలోకి వెళ్ళింది.

తెరచి ఉన్న కిటికీ రెక్కలలో నుండి సూర్యుడు ఓరగా చూస్తున్నాడు. రాధ, మీనా వారి దరి వంకే చూస్తున్నారు.

ఒక నిముషం తర్వాత కమల కళ్ళు విప్పి విశాలిని వంక చూసింది. ఆమె ముఖంలో ఆతృత! కమల ఏం చెప్పబోతుందో?!

''ఒక మగాడు ఒక స్త్రీ ఆకర్షణలో పడ్డాడు అని అతడు బయటపడేందుకు కొన్ని చర్యల ద్వారా తెలియజేస్తాడు. చిలిపి మాటలు, ముద్దుకోసం ప్రయత్నించడం, 'ఐ లవ్ యూ' అనడం, ఆమె వెంట తిరగడం...రాజేష్ నీ సమక్షంలో హుందాగా ఉంటున్నాడు తప్ప, అలాంటి చర్యలేవీ చేయడం లేదు. అతడు పై వాటిలో ఏ ఒక్క లక్షణం చూపించినా నీ ఆకర్షణలో పడ్డాడని నమ్ముతాను. ఆడదాని ఆకర్షణకు లొంగని మగాడు ఈ ప్రపంచంలో లేడని ఒప్పుకుంటాను''

''అలాగే.. అతడి చేత ముద్దు పెట్టించుకుంటాను. 'ఐ లవ్ యూ' అనిపిస్తాను. అతడిని నా వెంట తిప్పుకుని 'నిన్నే పెళ్ళాడతా విశాలిని' అనేలా చేస్తాను''

''విష్ యూ బెస్టాఫ్ లక్''

★ ★ ★

''ప్రేమ మీద మీ అభిప్రాయం ఏమిటి?''

రాజేష్ తడబడ్డాడు. ''ప్రేమ మీద నా అభిప్రాయమా? అసలు నేను ఆ పదం గురించే

## సత్తా చూపిస్తుందా?

**ఇప్పటి మన సినీతారలకి, వ్యాంప్‌లకి తేడా లేదు. వారి మధ్య ఉండాల్సిన భేదం లేనే లేకుండా పోయింది. తారలు హాట్ సీన్స్‌లో, స్పెషల్ సాంగ్స్‌లో కన్పిస్తున్నారు. ఇప్పుడు తాజాగా విన్పించే ఐటెం నెంబర్ సాంగ్స్‌లో నటించే తారల్లో తానూ ఒకటని అంటోంది తారాశర్మ. కొత్త చిత్రం మై ప్రైమ్ మినిస్టర్‌లో ఈమె హాట్ హాట్ సీన్స్‌లో కన్పించనుంది. ఈ సినిమా రిలీజయ్యాక గానీ ఈమె సత్తా ఏమిటో తెలియదు.**



ఆలోచించలేదు''


''పోనీ ఇప్పుడు ఆలోచించకూడదా?'' చిలిపిగా నవ్విందామె.

''సారీ'' అనేసి లోపలికి వెళ్ళిపోయాడు అతడు.

ఆమె పెదవులు బిగపట్టింది.

మరో మగాడయితే తను అన్న ఆ మాటకు ఎగిరి గంతేసి ఉండేవాడే! ఇతడు బుద్ధావతారం. ఇతడిని మార్చేందుకు చాలా కష్టపడాలి. అయినా అసాధ్యమేమీ కాదు.

ఒక సాయంత్రం.



మత్తయిన సువాసన ఆమె తనువు నుండి తన ముక్కుపుటాలను తాకుతోంది. ఆమె అతడికి తగిలీ తగలనట్టుగా కూర్చుని ఉంది. ఒక ఆడపిల్ల అంత దగ్గరగా కూర్చుని ఉన్నా ఆ కుర్రాడిలో చలనం లేదు. అతడు తదేకంగా లెసన్ చెప్పుకుపోతున్నాడు. అంతటి ఉద్వేగంలో కూడా ఆమె అతడి సంస్కారాన్ని మెచ్చుకోకుండా ఉండలేకపోయింది.

మగాడు బెట్టుగా ఉంటే, ఆడది చెలరేగిపోతుందనేందుకు ఆమే ఒక నిదర్శనమయింది. చెలరేగిన స్త్రీ సుడిగాలికన్నా వేగమని తెలియని వారెవరు?!

ఆమె మనసులో ఒకటే కోరిక, కాదది దీక్ష! బహుశా పట్టుదల కావచ్చు- తను కమల ముందు ఓడిపోకూడదు!

విశాలిని అతడికి మరింత దగ్గరగా జరిగింది. ఇంచుమించుగా ముఖంలో ముఖంపెట్టి ప్రశ్నించింది. ''రాజూ! మీరు... మీరు ఎప్పుడయినా ఒక ఆడపిల్లను ముద్దుపెట్టుకున్నారా?''

అతడు కళ్ళెత్తి ఆమె కన్నులలోనికి చూసాడు. పుస్తకం మడిచి పక్కన పెట్టేసాడు. ఆమె కన్నులలో చిలిపి ఆహ్వానం. ఆ ఆహ్వానానికి లొంగని మగాడెవ్వడు? ఎవడో సృష్టికి ఒకడు నిగ్రహశక్తికి నిదర్శనం కావచ్చు. అతడి పేరు ప్రవరుడయి ఉండొచ్చు. కానీ అందరూ ప్రవరులు కాలేరు. బ్రహ్మర్షులు కూడా ఆ ఆకర్షణకు లొంగినవారే!

ఆమె అతడి వంకే చూస్తోంది. పుస్తకం మూసేసిన అతడి చేతులు తన భుజాల మీద వాలుతాయనుకుంటూ అరమోడ్పు కన్నులతో అతడి వంకే చూస్తోంది. అతడి స్పర్శ స్వర్గలోకాలకు తీసుకువెళితే, అక్కడి పూదోటలలో విహరించేలా తనువును పులకింపజేసింది. తీపి కలయిక తలచుకుని కాబోలు పెదవులు వణికాయి. ఒక అద్భుత రసానుభూతి అనుభవంకొచ్చే క్షణం కోసం ఆమె ఎదురుచూస్తోంది.


రాజేష్ చప్పున పైకి లేచాడు. ఆమె వంక తీక్షణంగా చూస్తూ పలికాడు. ''మిస్ విశాలినీ! మీరు అదుపు తప్పుతున్నారు. ప్లీజ్ కంట్రోల్ యువర్ సెల్ఫ్''

ఆమె కంట్రోల్ కాలేదు. మరింతా రెచ్చిపోయింది. ఓడిపోతున్నానన్న తపన తనో స్త్రీ అని మరిచేలా చేసింది. తనూ లేచి నిలబడింది. అలా నిలబడడంలో ఆమె పైట జారి నేలను ముద్దాడింది. ఎత్తయిన వక్ష సంపద అతడి సంస్కారానికి సవాలుగా నిలిచింది. ఆమె అదేమీ పట్టించుకోలేదు. పైట సర్దుకునే ప్రయత్నమూ చేయలేదు. ఆమె తనను దాచుకునే ప్రయత్నమూ చేయలేదు.

''రాజూ.. మీరు.. నువ్వు.. నువ్వంటే నాకిష్టం. ఐ లైక్ యూ.. ఐ లవ్ యూ.. ఐ వాంట్ యూ మేరీ యూ..''

ఆమె రెండంగలలో అతడిని చేరుకుంది. ఉక్కిరిబిక్కిరి అయ్యేలా ముద్దులతో ముంచెత్తింది. ఆమె ప్రతి అణువూ అతడి శరీరాన్ని స్పృశిస్తోంది. తన నులివెచ్చని ఊపిరి అతడి భుజాలను తాకుతోంది. అది ఒక ఉద్రేకం.. మహోద్రేకం.. కొండల్ని తాకి ఎగిరిపడే ఉప్పెన పొంగు..

విశాలిని ఈ లోకంలో లేదు. అసలు ఆమెకా క్షణం పందెం కూడా గుర్తుకు రాలేదు. గెలుపు ఓటముల ప్రసక్తి కూడా లేదు. ఒక పారవశ్యపు మైకంలో మునిగి అతడి కౌగిట కరిగిపోవాలన్న కోరిక ప్రబలమై సర్వం మరచేలా చేసిన క్షణాలు.




ఆమె ఉద్రేకం ముందు అతడు కొన్ని క్షణాలు అచేతనుడయ్యాడు. మెల్లగా.. మెల్లగా అతడి చేతులు ఆమె భుజం మీదకు చేరాయి.

చప్పున ఆమెను దూరంగా తోసేశాడు. గోడకు కొట్టుకోబోయి అతికష్టం మీద నిలదొక్కుకుందామె. ఉద్రేకపు పొంగు ఒక్కసారిగా చల్లబడిపోయింది.

విశాలిని అతడి వంక విభ్రాంతితో చూసింది. 'అందమయిన ఆడది పైనబడినా నిబ్బరించుకోగలిగిన నిగ్రహశక్తి ఉన్న ఓ మగాడా! నీకు నా వందనములు' అనుకుంది మనసులో. ''ప్లీజ్ విశాలినీ! మీరు.. మీరు మీ రూమ్‌కి వెళ్ళండి'' ఆమె తలొంచుకుని బయటకు అడుగు లేసింది. ఆ రాత్రికి తన స్నేహితురాళ్ళతో చెప్పింది.

''సారీ నేను ఓడిపోయాను. ఈ ప్రపంచంలో ఆడదాని ఆకర్షణకు లొంగని మగాళ్ళున్నారని తెలుసుకున్నాను''

చప్పట్లు కొట్టారు మిగిలిన ముగ్గురూ- ఆమె వంక చూస్తూ, మనసులో సంతసిస్తూ!

★ ★ ★

సరిగ్గా అదే సమయంలో-

రాజేష్ తన రూమ్‌లో టేబుల్ ముందు కూర్చుని డాక్టర్ రిపోర్ట్స్ నిస్సహాయంగా చూస్తున్నాడు. రెండేళ్ళ క్రితం తనకు స్కూటర్ యాక్సిడెంట్ అయినప్పుడు డాక్టర్ ఇచ్చిన రిపోర్ట్స్ అవి. 'తన అందమయిన భవిష్యత్తు సర్వనాశనం' అని తెలియచెప్పే రిపోర్ట్స్.

పోస్ట్ గ్రాడ్యుయేషన్ రిజల్ట్స్ వచ్చాక హైహీగా మిత్రునితో కలిసి అరకు వేలీ వెళ్తుంటే అనుకోని ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన కారు తమ స్కూటర్‌ని కొట్టింది. మిత్రుడు తప్పించుకోగలిగాడు. కానీ, తనా దెబ్బకు ఎగిరి రోడ్డు పక్క పడ్డాడు. హాస్పిటల్ చేర్చినాక తెలిసింది. వెన్నెముక విరిగిందని. డాక్టర్ మెల్లగా చెప్పాడు. నరాలు బలహీనపడిన దృష్ట్యా తనిక 'దాంపత్య సుఖం'లో పాల్గొనలేడు.

సముద్రాలు పొంగలేదు. భూమి కృంగలేదు. తనూ వ్యధపడిన మాట వాస్తవమే గానీ, జీవితాన్ని చాలించలేకపోయాడు. తన అసమర్థత లోకానికి తెలియకుండా కాలం నెట్టుకు వస్తున్నాడు.

అందుకే అతడు విశాలిని మీద జాలిపడ్డాడు. 'పాపం పూర్ లేడీ విశాలిని.. సారీ డియర్.. ఐయామ్ ఎక్స్‌ట్రీమ్లీ సారీ..'

☆